www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

Bhadradri news Telugu Daily

తెలుగు దిన పత్రిక

పేజీలు : 5 రూ.5.00 | ఎడిటర్ :చెంగపాంగు సైదులు | గౌరవ సంపాదకులు: నివాస్ బట్టు

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 172 గురువారం 10 జూలై 2025

Published from: Khammam, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Karimnagar, Nalgonda, Mahabubnagar



2లో..

జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం



2లో..

మామడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం



# నమ్మి ఓట్లేస్తే.. సీమకు నీళ్ల తరలిస్తారా

వరద జలాలను తీసుకెళ్తున్నామని ఏపీ సీఎం అంటున్నారు. ఎవరికెంత వాటానో లెక్క తేల్చుకున్న తరువాత తొలుత మేం ప్రాజెక్టులు కట్టుకుంటాం. ఆ తరువాతే దిగువన మీరు కట్టుకోవాలి. ఎవరు ఏ ప్రాజెక్టులు కట్టాలనుకుంటున్నారో.. గోదావరి బోర్డు వద్ద కూర్చుని మాట్లాడుకుందాం.




- నీటి వాటాలపైమిారేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం
- అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ మౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

హైదరాబాద్:తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్ల రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే

- మిగతా 2వ పేజీలో

# పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ



2లో

## మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంటబులిటీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

డిస్టిక్ మైనింగ్ ఫాండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహారిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫాండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.



2లో

## సిగాచీ ఘటనలో ఆచూకీ లేని

వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు

కాలి బూడిదై ఉంటారని వెల్లడి.. కుటుంబాలకు సమాచారం

## గుజరాత్‌లో ఘోరప్రమాదం

### వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు

### 9మంది మృతి..పలువురికి గాయాలు

నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి.



2లో

# నేనూ కష్టపడి చదవి పైకి వచ్చా

**కరీంనగర్:** తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్పూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



- మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

# జగన్‌తో కలిసి తెలంగాణకు మరణ-శాసనం

- ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు
- జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్
- బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్
- ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు
- పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.



2లో



2లో

## ఆధ్యాత్మిక జీవనంతో పాటు..ప్రకృతి వ్యవసాయం

రాజకీయాల నుంచి తప్పుకున్నాక అదే నా ప్రాధాన్యం

హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు



2లో

## నమీబియా పర్యటనలో మోడీ

ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం



హైదరాబాద్: గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్‌ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని - ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం

ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో.

రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల పక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# నమీబియా పర్యటనలో మోడీ



న్యూఢిల్లీ:నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.



# జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం

అమరావతి: రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్‌కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మామిడి రైతుల సమస్యలపై రాజకీయం చేయడం జగన్‌కే చెల్లిందన్నారు. కర్నాకటలో 16 కి కిలో కొంటున్నారని అనడం పచ్చి అబద్ధమని అన్నారు.

బంగారుపాళ్యంలో హెలీప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎంగా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరపున కిలోకు రూ.4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్య జిల్లాలో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80శాతం కొనుగోలు జరిగింది.. ఇంకా కొంటున్నాం అన్నారు. కావాలనే జగన్ మామిడి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఆదుకున్నాక ఇప్పుడు పర్యటనలు చేయడం సరికాదు. ఐదేళ్ల పాటు ఎవరినీ పరామర్శించకుండా మమ్మల్ని అడ్డుకున్నారు.

# మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం



చిత్తూరు:మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగారపాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మోహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు- ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని.. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? అని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తు చేశారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.. 'ఏటా మామిడి కొనుగోలు ఉంటు-ంది. దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు. నిజంగా ఆ ధరకు ఎంత పంట కొన్నారు. కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు. మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయింది. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు. ఇక్కడ 76 వేల మంది రైతులు మామిడి సాగుమీద బతుకున్నారు. 6.45 లక్షల టన్నుల పంట పండింది. ఇక్కడ 2.20 లక్షల ఎకరాల్లో మామిడి సాగు చేశారు. నాడు కిలో రూ.29. మరి నేడు? మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు. ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదు. నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసింది. ఇవాళ అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇప్పటి-కై-నా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి. మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇదే నా హెచ్చరిక. అసలు మీరు మనుషులేనా?. ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరిస్తోంది. ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోంది? దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకరి తల పగలగొట్టారు. అసలు మీరు మనుషులేనా? ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడు. ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడు. వచ్చేది జగన్ ప్రభుత్వమే. ఇది గుర్తు పెట్టుకోండని జగన్ వ్యాఖ్యానించారు.

# ఆధ్యాత్మిక జీవనంతో పాటు..ప్రకృతి వ్యవసాయం



న్యూఢిల్లీ: రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మికకార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు- ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు-, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు- వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశు సంపద కోసం పనిచేస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# గుజరాత్‌లో ఘోరప్రమాదం



అహ్మదాబాద్: గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు.

ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది

హైదరాబాద్: సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్‌ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్‌ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు.

# పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ పక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు- చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు

వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహారిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు.

# 46 డివిజన్లో సీసీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ





**ఖమ్మం ప్రతినిధి, జూలై 9( భద్రాద్రి న్యూస్):-**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ నందు సుమారు 11 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు మురికి కాలువ పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే తుమ్మల గారి ధ్యేయం అని అన్నారు. స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల మురికి కాలువల నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని, కావున ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో మంత్రి వర్యులు తుమ్మల గారు రాజీ పడరని తెలియజేశారు. ప్రభుత్వ పథకాల అమలులో మరియు అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి మరియు సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల గారికి మేయర్ గారికి కమిషనర్ గారికి మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. మున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఈఈ కృష్ణలాల్ , డీఈ శ్రీనివాస్, ఏఈ వరుణ్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య,

డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, కాటం కొమురయ్య, దయ్యాల నాగేశ్వరరావు , కాటం యాదయ్య, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, మంగ యాదయ్య, ఎమ్మె రామకృష్ణ, తుపాకుల మధు, మరాటి బీరేష్ , దోమల నాగేశ్వరావు, సెల్వం జ్ఞానేశ్వర్, భైరోజు సంతోష్, చేతి శ్రీనివాస్, నరసింహారావు, కొక్కిరేణి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గంగయ్య, మీర్జా అజీజులా బెగ్, మొయిన్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# త్రినిటీ విద్యార్థులకు ఎరుపు రంగు విశిష్ఠత తెలిపిన ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల

**చౌటుప్పల్ 09 జూలై(భద్రాద్రి న్యూస్)**






విద్యార్థినీ విద్యార్థులకు సూర్యోదయం సూర్యాస్తమయం సమయంలో ఉండే ఎర్రని సూర్యుణ్ణి పరిచయం చేస్తూ ఆ రంగులో ఉండే కుజగ్రహం( మార్స్ )విశిష్టతను తెలుపుతూ మనం వాడే ఎరుపు రంగులో ఉండే ఆపిల్, డ్రాగన్,రెడ్ చెర్రీ, దానిమ్మ పండ్లను,టమాటో, రెడ్ క్యాప్సికం,ఎర్రని మిర్చి కూరగాయలను,కారం,ఎర్ర పప్పులను పరిచయం చేస్తూ ఎరుపు రంగు ప్రాముఖ్యతను తెలుపుతూ, మన రక్తం ఎరుపు రంగుని జంతువులు పక్షుల రక్తం కూడా ఎరుపు అని ప్రైమరీ రంగులలో ఎరుపు ఒకటని ఎరుపును మన కళ్ళు తొందరగా గుర్తుపడతాయని త్రీనిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులను ధరించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో త్రీనిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీ బిక్షుస్వారావు ,సమన్వయకర్తలు పి అనూష, చందన, జ్యోతి ,ప్రీతి ,లక్ష్మీ ప్రియ, నీరజ ,శివాని ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తాటిపల్లి లక్ష్మీనారాయణ సేవలు చిరస్మరణీయం

## ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

**భద్రాద్రి కొత్తగూడెం(భద్రాద్రి న్యూస్):**



కొత్తగూడెంలోని ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థలైన వసుంధర సుమంగళీ అధినేత దివంగత తాటిపల్లి లక్ష్మీనారాయణ వర్ధంతి కార్యక్రమానికి బుధవారం భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ హాజరై లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వసుంధర సుమంగళి యజమాని తాటిపల్లి శంకర్ బాబు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, సామాజిక రాజకీయ దురంధరలు తాళ్లూరి వెంకటేశ్వరరావు, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు గిద్ద పరంజ్యోతి రావు, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గుగులోత్ కృష్ణ, లాల్ సింగ్,సామాజిక సేవ తత్పరులు లగడపాటి రమేష్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కొదుమూరి రమేష్ పల్లపోతు వాసు, గునిపాటి ఆనంద్, వారణాసి సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు లావుడ్యా సత్యనారాయణ(సంపు) మాతృమూర్తి దివంగత లావుడియా పాతలి దశదినకర్మకు



ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మిత్ర బృందం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. సంతాప నివాళి కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లావుడియా సత్యనారాయణలతో పాటు భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు గిద్ద పరంజ్యోతి రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తుంపులు రాములు, కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ బండి అమృతరావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పి.సురేందర్, శ్రీనివాస్ స్థానిక పెద్దలు గుగులోత్ చందర్, శంకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేస్తాం.... టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి

**నారాయణపురం జూలై 09(భద్రాద్రి న్యూస్)**



మునుగోడు నియోజకవర్గంలోని నారాయణ పురం మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ సామాజిక చైతన్యత కార్యకర్తలు యువకులు రాష్ట్రవ్యాప్తంగా జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్స్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా పోటి చేయడానికి ముందుకొస్తూ మమ్ములను సంప్రదిస్తున్న సందర్భంగా కార్యకర్తల అభిప్రాయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో అభ్యర్థుల నిలబెడుతున్నామని తెలియజేశారు అదేవిధంగా రైతు రుణమాఫీ రైతుబంధు విషయంలో రైతులకు జరుగుతున్నటువంటి అన్యాయాల పైన త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కొల మహేష్ ముదిరాజ్, కొర్ర సాగర్,లింగం యాదవ్, సింగం కృష్ణ, గజేంద్ర, దువ్వ నవీన్, నక్కరాజు, అనుమల శ్రీరామ్, ఈసం రామకృష్ణ అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూలై 11న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెని ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం ప్రతినిధి, జూలై 9 (భద్రాద్రి న్యూస్):-**



జిల్లాలోని డిగ్రీ అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రిలేషన్షిప్ మేనేజర్ ఉద్యోగాలు కల్పించుటకు జూలై 11న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సెయింట్ జోసెఫ్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డికి సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం(భద్రాద్రి న్యూస్):**



విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందిస్తున్న సెయింట్ జోసెఫ్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డిని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రుద్రంపూర్ లో గల సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో గత తొమ్మిది సంవత్సరాల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం ద్వారా నిరుపేద ఎస్సీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి గత మూడు సంవత్సరాలుగా సెయింట్ జోసెఫ్ స్కూల్ యాజమాన్యానికి 70 లక్షలు రాకపోయినా మిగతా పిల్లలతో సమానంగా ఎక్కడ తక్కువ చేయకుండా నిరుపేద ఎస్సీ విద్యార్థులను ఎక్కడా లోటు లేకుండా పుస్తకాలతో పాటు బట్టలు కూడా ఇచ్చి గత తొమ్మిది సంవత్సరాల నుంచి మంచి విద్యతో విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. నిరుపేద ఎస్సీ విద్యార్థులను తీర్చిదిద్దిన సెయింట్ జోసెఫ్ స్కూల్ యాజమాన్యం సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. సెయింట్ జోసఫ్ హై స్కూల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఇదే పట్టుదలతో మరో ఐదు సంవత్సరాలు ప్రిన్సిపాల్ గా కొనసాగాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ నమస్తే తెలంగాణ దినపత్రిక విలేకరి షబీర్ తల్లితండ్రులు కందుల గురుమూర్తి కత్తి భాస్కర్ తిట్ల శంకర్ తీట్ల లీలా సరోజ సంతోష్ లక్ష్మీ నమిల్ల రాము దుర్గాభవాని భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘ అధ్యక్షులుగా జి రాజగోపాల్

**ఖమ్మం ప్రతినిధి, జూలై 9 (భద్రాద్రి న్యూస్):-**



ప్రధాన న్యాయమూర్తి ఖమ్మం లీగల్ ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ రాజగోపాల్ తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం అధ్యక్షఎన్నిక ఈనెల 19న జరగనున్నది బుధవారం అధ్యక్ష పదవికి ఒక్కటె నామినేషన్ రావడంతో అధ్యక్షునిగా జి .రాజు గోపాల్ ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. అదేవిధంగా మహిళ ప్రతినిధిగా ఆర్థిక నేరాలు ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తిగా పనిచేస్తున్న జె.మైత్రిఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు మిగిలిన పదవులకు ఈనెల 19న ఎన్నికలు జరగనున్నట్లు27న ఎన్నికల ఓట్ల లెక్కింపు అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారని ఎన్నికల అధికారిగా అధికారిగాచీఫ్ జడ్జి సిటీ సివిల్ కోర్టు హైదరాబాదుకు చెందినశశిధర్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్నారుఅధ్యక్ష పదవికి ఎన్నికైన న్యాయమూర్తి మాట్లాడుతూతనకు రెండోసారి అధ్యక్ష పదవి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారున్యాయమూర్తుల సమస్యల పరిష్కారానికి వారి నివాస సముదాయల కొరకునూతన కోర్టులు ఏర్పాటుకు న్యాయమూర్తుల పోస్టులు భర్తీకిమరియు మరియు వారి పదోన్నతి కొరకు కృషి చేస్తానన్నారు మొత్తం న్యాయమూర్తుల సంఘ ఓటర్లు తమ ఓటును వినియోగించుకోవడం వినియోగించుకోనున్నారు

అధ్యక్ష పదవితో పాటు మూడు ఉపాధ్య ఒక ప్రధాన కార్యదర్శిగా సంయుక్త కార్యదర్శిగా ముగ్గురు కార్యవర్గ సభ్యులుగా 12 మందిని ఎన్నుకోనున్నారు ఎన్నికల అధికారిగా చీఫ్ జడ్జి సిటీ సివిల్ కోర్ట్ హైదరాబా ద్ కు చెందిన శశిధర్ రెడ్డిఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

# వ్యవసాయంపై కృత్రిమ మేధ ప్రభావం

న్యూఢిలీ: ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి. వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు– పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి. ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి.

# పరిశుభ్రతే పల్లెకు వెలుగు

వైరా, జులై 9, (భద్రాద్రి న్యూస్)




వైరా నియోజకవర్గ కేంద్రంలో పాలడుగు గ్రామంలో ఇంటింటి సర్వేలో భాగంగా బుధవారం పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వర్షాకాలంలో ప్రతి ఇంటిలోని మరుగుదొడ్లు, మురికి నీళ్ల, నిలవ ఉండకుండ వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, పిచ్చి మొక్కలు, పనికిరాని చెట్లను పీకి వేయాలని వీలైనంత మేరకు ఇంకుడు గుంతలను తీసి వాటిలోకి మలపాలని అన్నారు, దీని ద్వారా దోమలు, ఈగలు, పాములు గుడ్లు పెట్టకుండా, వాటి సంతతి తగ్గిపోయి ప్రజలకు హాని కలిగించకుండా ఉంటాయని దీని ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కిరణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైరా మండల ఉపాధ్యక్షులు తెల్లూరి రాజేష్, పంచాయతీ సిబ్బంది జల్లి పుల్లయ్య, కేశ గాని వెంకటేశ్వర్లు, సయ్యద్ షరీఫ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తులకు గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

హైదరాబాద్ జులై 9( భద్రాద్రి న్యూస్):-



రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు.

దరఖాస్తుల స్వీకరణ కు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈనెల 7వ తేదీతో ముగిసిపోయింది. అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 12వ తేదీలోగా దరఖాస్తులు ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు.ఇదీ నేపథ్యం...

గతేడాది రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించారు. గతేడాది 140 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరికి ఒక్కొక్కరికి సింగరేణి సంస్థ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును అందజేసింది. వీరిలో 20 మంది మెయిన్స్ లోనూ పాసై ఇంటర్వ్యూకి ఎంపిక కాగా వారికి కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించింది. ఇదే విధంగా ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.

# మధిరలో భారీ ర్యాలీ

కదం తొక్కిన కార్మిక కర్షక నాయకులుబి అఖిల పరీక్ష పార్టీలు

మధిర, జులై 9( భద్రాద్రి న్యూస్):-




భారతదేశవ్యాప్తంగా జరిగిన జాతీయ సమ్మె కు మద్దతుగా బుధవారం మధిర పట్టణంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ఆశ వర్కర్లు అంగన్వాడీలు మధ్యాహ్న భోజన వర్కర్లు ఆటో వర్కర్లు మున్సిపల్ వర్కర్లు ఎలక్ట్రికల్ వర్కర్లు వివిధ రంగాలకు చెందిన కార్మికులు కార్మిక సంఘ నాయకులు. కాంగ్రెస్ సిపిఎం టిడిపి సీపీఐ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిరసిస్తూ ఆందోళన

## విధులకు హాజరుకాని ఉద్యోగులు

పాల్వంచ, జూలై 9( భద్రాద్రి న్యూస్):-




విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా టీజీ పి ఈ ( తెలంగాణ పవర్ ఎంప్లాయిస్) జాక్ పిలుపుమేరకు బీటీపీయస్ లో బుధవారం ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ ఆందోళనలో భాగంగా ఉద్యోగులు విధులను బహిష్కరించారు (షిఫ్ట్, ఎమర్జెన్సీ విధులు మినహా). అనంతరం అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట సుమారు గంటపాటు ధర్నా నిర్వహించారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను నిరసిస్తూ ప్లకార్డ్స్ ప్రదర్శించి.. నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా బీటీపీయస్ జేఏసీ కన్వీనర్ ఎస్. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వలాభాల కోసం లాభాల్లో ఉన్న విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. విద్యుత్ సంస్థలు ప్రైవేటు పరం అవుతే ఇప్పటివరకు పేద మధ్యతరగతి వర్గాలకు అందుతున్న సబ్సిడీ లభించదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కూడా ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్,చండీగఢ్ రాష్ట్ర లపై విమర్శలు చేస్తూ ఆయా ప్రభుత్వాలు విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాల చేస్తున్నాయని చెప్పారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆ ఉద్యోగులకు మనందరం బాసటగా నిలవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉద్యోగులందరూ ఐక్య ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ వెంకట్ నాయుడు,టీజీ పి ఈ ఏ ( తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ ) రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి రవి ప్రసాద్, కార్మిక సంఘం -1535 రీజనల్ ప్రెసిడెంట్ వి. ప్రసాద్,కార్మిక సంఘం-1104 అధ్యక్షులు

బి. హేమ్లు,కార్మిక సంఘం -327 అధ్యక్షులు బి.కృష్ణ, సిఐటియు నాయకులు వీరస్వామి ,టీజీ పి ఈ ఏ ( తెలంగాణ స్టేట్ పవర్ అసిస్టెంట్ ఇంజనీర్ అసోసియేషన్ ) రీజినల్ సెక్రెటరీ ch.

రవితేజ, డిప్లమా ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు రాధా మోహన్ ,కెమిస్ట్రీ అసోసియేషన్ నాయకులు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలు మండలాలకు విస్తరించండి : మొహ్మద్ గౌస్

కొత్తగూడెం అర్బన్, జులై 9 (భద్రాద్రి న్యూస్)



:-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న మెగా ఆధార్ క్యాంపుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.అధిక సంఖ్యలో ప్రజలు క్యూ లైన్లలో గంటల తరబడి నిలబడుతుండడంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మైనారిటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మొహ్మద్ గౌస్ మెగా ఆధార్ క్యాంపును కలెక్టరేట్‌తో పాటు ప్రతి మండలంలోనూ రెండురోజుల పాటు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మండలంలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తే అవి మరింత ప్రభావవంతంగా సాగుతాయని ఎక్కువ మందికి సేవలు అందుతాయని ఆయన సూచించారు. ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే తమ అభిప్రాయమని గౌస్ తెలిపారు

# అఖిలపక్షం,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె

అశ్వరావుపేట, జులై 9 (భద్రాద్రి న్యూస్):-



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అశ్వరావుపేట లో సిపిఐ,సిపిఎం,సిపిఐ ఎంఎల్ మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడలు ముందుకు తెచ్చింది. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ ఎంప్లాయిమెంట్ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు ఈ కోడ్ ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన లేబర్ కోళ్ల ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీస్ ద్వారా తెలియ చేయాల్సిన అవసరం ఉంది.పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలయితే 300 మంది లోపు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే ఏదేచిగా కార్మికుల్ని తొలగించవచ్చునని పేర్కొన్నారు.ఆ నాలుగు లేబర్ కోడ్లు కార్మిక జీవనాన్ని అస్తవ్యస్తం చేసేలా ఉన్నాయి.వాటిని



రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కావున వామపక్షాలు, కార్మిక సంఘాలు ఏకతాటి పైకి వచ్చి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేలా కృషి చేయాలి.అన్ని కార్మిక సంఘాల వారు మరియు వామపక్ష పార్టీల వారు అధిక సంఖ్యలో ఈ సార్వత్రిక సభలో పాల్గొన్నారు. అన్ని కార్మిక సంఘాలవారు ఏకమై మన హక్కులను సాధించుకోవాలని వామపక్ష నేతలు కార్మిక సంఘాల నేతలు ఈ

సందర్భంగా పిలుపునిచ్చారు. పాత ఎండిఓ ఆఫీస్ నుండి మొదలుకొని సంత మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వామ పక్షాల నాయకులు సయ్యద్ సలీం,పుల్లయ్య, గోకినపల్లి ప్రభాకర్,గన్నిన రామకృష్ణ, చిరంజీవి,నూకవరపు విజయ్ కాంత్,కార్మిక సంఘాల నేతలు పిట్టల అర్జున్,పటాన్ జలాల్,సయ్యద్ జాకీర్, దోమల అనిల్,ముత్తు,రాయల నయోమి,తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళలో ఆనందం నింపిన పొంగులేటి శ్రీనన్నకు ఋణపడి ఉంటాం : రూప్లా నాయక్

లక్ష్మిదేవిపల్లి, జులై 9 ( భద్రాద్రి న్యూస్ )





:-గుడి లేని ఊరు ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇళ్ళు లేని గ్రామం ఉండకూడదనే లక్ష్యంతో, నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమంటు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పట్టాలను ఇచ్చిన రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్నకు ఋణపడి ఉంటామని రూప్లా నాయక్ అన్నారు. లక్ష్మిదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామస్తులు గత పదేళ్లుగా పక్కా ఇళ్ల కోసం ఎదురు చూసారని, గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూమ్ ఇస్తామన్న నాయకుల మాటలు నమ్మితే వాళ్ళు నట్టేటా ముంచారన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ పొంగులేటి శ్రీనన్న ఇచ్చిన హామీ మేరకు నేడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనన్నకు ఋణపడి ఉంటామని లబ్ధిదారులు ముక్త కంఠంతో అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని పనులు చేస్తూ రాబోయే రోజుల్లో కూడ మిగిలిన అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని రూప్లా నాయక్ అన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏఐటియుసి సిఐటియు

సంస్థాన్ నారాయణపురం జూలై 09(భద్రాద్రి న్యూస్)



సార్వత్రిక సమ్మె కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో ఏఐటీయూసీ సిఐటియుకు మద్దతుగా సిపిఐ సిపిఐ ఎం నాయకులు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య ఏఐటియుసి మండల కన్వీనర్ చిలువేరు అంజయ్య సిఐటియు నాయకులు దోనూరి నర్సిరెడ్డి గార్లు. మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలకు పెంచి అసంఘటిత కార్మికులను రెగ్యులరేషన్ చేసి వారి యొక్క భవిష్యత్తును కాపాడవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉంది కార్మికుల పైన పని భారం పెంచుతూ. రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల వరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం 12 గంటల వరకు పెంచుతూ కార్మికుల పొట్టలు కొడుతుందని తెలిపారు. కార్మికులు. చేసిన పనికి శ్రమ ఫలితంగా ప్రభుత్వం నుండి వచ్చే జీతాలను సక్రమంగా ఇవ్వకుండా నెలల కొద్ది కాలయాపన చేస్తూ శ్రమకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు కార్మికులు లేనిదే గ్రామ పంచాయతీ గానీ మున్సిపాలిటీలు కానీ అన్ని రంగాల సంస్థలలో పనిచేయకపోయినట్లయితే ఎక్కడికక్కడే నిలిచిపోతాయి . ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి యొక్క శ్రమను గుర్తించి రెగ్యులరేషన్ వారి జీవితాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నదని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి గ్రామపంచాయతీ కార్మికులు భవన కార్మికులు రైతు సంఘం . చేనేత కార్మిక సంఘం గీతా కార్మిక సంఘా%శీ% సంఘం అంగన్వాడి . ఆధ్వర్యంలో పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్తూ డప్పు వాయిద్యాల మధ్యన ఆటపాటలతో అలరించిన ప్రజా నాట్యం మండలి కళారూపాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. శ్రమని దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన గుణపాఠం చెప్పే రోజులు ఆసన్నమైనయని అన్నారు .

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రపంచీకరణ ప్రైవేటీకరణ పేర్లతో ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక. ఆదాయాలను వనరులను చూపే ఎల్ఐసి ఆర్టీసీ సింగరేణి పోస్ట్ ఆఫీస్. వ్యవసాయానికి సంబంధించిన యంత్రాలు పై జిఎస్టి రద్దు చేయాలి కార్మికుల పెన్షన్ తో పాటు సమగ్ర సామాజిక భద్రత కల్పించి అందర్నీ భాగస్వామ్యం చేయాలి. ఇతర సంస్థలను ఆదానీ అంబానీలకు కట్టు పెడుతున్నారని ఆరోపించారు

దేశంలో కార్మిక వ్యవస్థను కనుమరుగయ్యే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక తహసిల్దారి గారికి వినతి పత్రం సమర్పించడం ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఐఎం మద్దతుతో ఏఐటియుసి సిఐటియు నాయకులు పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ రైతు సంఘం మండల అధ్యక్షులు భీమనపల్లి గాలయ్య ప్రధాన కార్యదర్శి పల్లె మల్లారెడ్డి గీత కార్మిక సంఘం నాయకులు పందుల యాదగిరి వీరమల్ల యాదయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం మంచాల సైదులు జనగాం శంకరయ్య దుబ్బాక సంజీవ.బక్కతట్ల లింగస్వామి గ్రామపంచాయతీ కార్మిక సంఘం లోడ యాదయ్య

చేనేత కార్మిక సంఘం నాయకులు సూరపల్లి జనార్దన్ కర్నాటి మారయ్య మాజీ సింగల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య సర్వి నర్సింహా మంచాల గాలయ్య సిఐటియు నాయకులు. గుంటోజు శ్రీనివాస్ చారి సిపిఐఎం మండల కార్యదర్శిరి దొడ్డ యాదిరెడ్డి దొంతగోని పెద్దలు కొమ్ము మల్లేష్ గాజుల అంజయ్య ప్రజానాట్య మండలి మండల ఉపాధ్యక్షులు నరసింహ సుదర్శన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఈవో పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులుకాపర్తి వెంకటాచారి

పాల్వంచ, జూలై 9 (భద్రాద్రి న్యూస్):-




భద్రాచలం దేవస్థానం ఈవో లాలుకోట రమాదేవి పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కాపర్తి వెంకటాచారి ఆధ్వర్యంలో బుధవారం పాల్వంచ ప్రెస్ క్లబ్లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భద్రాచలం దేవస్థానం భూముల పై తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు మంగళవారం నాడు ఆలయ ఈవో రమాదేవి భూములను పర్యవేక్షిస్తుండగా పురుషోత్తం పట్నం గ్రామస్తులు ముక్కుమూడిగా దాడి చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని, ఆలయ భూములను పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాపర్తి వెంకటాచారితో పాటు ఉపేంద్ర చారి పారిపర్తి వెంకటేశ్వర్లు మస్నా శ్రీనివాసరావు వాసుమల్ల సుందర్రావు దారా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి న్యూస్




## హరిహర వీరమల్లు కోసం అభిమానుల ఉత్కంఠ

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో కొన్ని ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. తాజాగా అక్కడ ఓ టికెట్ బుకింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దీని రన్-టైమ్ 2.40 గంటలుగా పేర్కొంది. దీంతో ఈ రన్‌టైమ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె అభిమానులతో చిట్‌చాట్ చేస్తూ.. ఈ సినిమాలో ఏ సన్నివేశం ఎక్కువ ఆసక్తికరంగా ఉంటుందో చెప్పారు. ఇంటర్వెల్, పోస్ట్ ఇంటర్వెల్, -క్లైమాక్స్‌లోని సన్నివేశాలు మరింత ఆసక్తిగా ఉంటాయని వెల్లడించారు. దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు.

'హరి హర వీరమల్లు' తనకు దేవుడిచ్చిన బహుమానమని అన్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంలో వీరమల్లు అనే పోరాటయోధుడి పాత్రలో పవన్ కనిపించనున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ధర్మం కోసం యుద్ధం అంటూ 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ అండ్ స్పిరిట్' పేరుతో మొదటి భాగం సిద్ధమైంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.

## బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సాయిపల్లవి

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏక్ దిన్. ఈ సినిమాతో స్టార్ నటి సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ- ఇస్తుండగా.. సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు- బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ - మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన 'జానే తూ... యా జానే నా' చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.



## కీరవాణి పితృ వియోగం

### తండ్రి శివశక్తి దత్తా కన్నుమూత



ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి కోడూరి శివశక్తి దత్త మణికొండలోని తన నివాసంలో సోమవారం రాత్రి కన్నుమూశారు. గేయ రచయిత, స్క్రీన్ రైటర్‌గా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందారు. శివశక్తి దత్త అసలు పేరు కోడూరి సుబ్బారావు, అక్టోబర్ 8 1932లో కొవ్వూరులో జన్మించారు. టాలీవుడ్ టాప్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళికి శివశక్తి దత్త పెదనాన్న అవుతారు. కళలపై ఆసక్తి ఉన్న ఆయన.. ఇంటి నుంచి వెళ్లిపోయి ముంబయిలోని ఓ ఆర్ట్స్ కాలేజీలో చేరారు. రెండేళ్ల తర్వాత కొవ్వూరుకు తిరిగొచ్చారు. కమలేశ్ అనే కలం పేరుతో చిత్రకారుడిగా పనిచేశారు. ఆ తర్వాత సంగీతంపై ఇష్టంతో గిటార్, సితార్, హార్మోనియం నేర్చుకున్నారు. నాగార్జున నటించిన జానికి రాముడు చిత్రానికి పనిచేశారు. నల్లా నల్లాని కళ్ల' పాట నుంచి ఛత్రపతి మన్నేల తింటివిరా, రాజన్న అమ్మా అవని గతేడాది వచ్చిన హనుమాన్ థీమ్ సాంగ్ వరకూ ఎన్నో హిట్ పాటలకు సాహిత్యం అందించారు. బాహుబలి 1 మమతల తల్లి, ధీవర, బాహుబలి 2 సాహోరే బాహుబలి, ఎన్టీఆర్: కథానాయకుడు కథానాయక, ఆర్ఆర్ఆర్ రామం రాఘవమ్, హనుమాన్ అంజనాద్రి థీమ్, పాటలను ఆయనే రాశారు. శివశక్తి దత్తాకు ముగ్గురు సంతానం. కీరవాణి, కల్యాణి మాలిక్, శివశ్రీ కంచి. ఆయనకు ఒక అన్న, అక్క, నలుగురు తమ్ముళ్లు ఉన్నారు.

## యూఎస్‌లో అట్లీ, అల్లు అర్జున్ సినిమా



విలన్‌గా హాలీవుడ్ నటుడువిల్ స్మిత్ అంటూ ప్రచారం పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ- చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.



## రాజమౌళి..మహేశ్ బాబు కాంబో

సినిమాపై కనిపించని ప్రచారం రాజమౌళితో సినిమా చేస్తున్న హీరోలు మధ్యలో మరో ప్రాజెక్ట్ చేయకూడదు. ఇది జక్కన్న మొదటి రూల్. బాహుబలి సమయంలో ప్రభాస్, ఆర్ఆర్ఆర్ సినిమా చేస్తున్నప్పుడు ఎన్టీఆర్, రామ్ చరణ్ మరో సినిమా చేయలేదు. కాకపోతే గెస్ట్ రోల్ అని చెప్పి జక్కన్న దగ్గర స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఆచార్య చేశాడు చరణ్. ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 కోసం మహేశ్ బాబు బల్క్ డేట్స్ ఇచ్చేశాడు. ఈ సినిమా తప్పితే మరో సినిమా చేయడం లేదు. అంతే కాకుండా ఈ సినిమాకు సంబంధించి బయట ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు మహేశ్ బాబు. కానీ మిగతా స్టార్స్ మాత్రం రాజమౌళి రూల్స్ బ్రేక్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. మహేశ్‌బాబు తప్ప ప్రియాంక చోప్రా, పృధ్వీరాజ్ సుకుమారన్ సమయం వచ్చినప్పుడల్లా మూవీ మాట్లాడుతునే ఉన్నారు. తాజాగా ప్రియాంక చోప్రా మహేశ్‌బాబు సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నా. కానీ ఇండియాను, హిందీ సినిమాలను చాలా మిస్ అవుతున్నాను. అప్పుడప్పుడు నా సొంత ఇంటికి దూరమయ్యాననే భావన కలుగుతుంటుంది. కానీ ఇప్పుడు ఓ ఇండియన్ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. గతంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా పలు సందర్భాల్లో ఎస్ఎస్ఎంబీ 29 గురించి మాట్లాడారు. రాజమౌళి సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దాని గురించి ఇప్పుడేం మాట్లాడలేనని అన్నారు. కానీ తాను ఈ సినిమాలో ఏడాది క్రితమే భాగమయ్యాను. అప్పటినుంచి ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నానని తెలిపారు. కానీ మహేశ్ బాబు మాత్రం జక్కన్న గీసిన గీత దాటడం లేదు. ఎస్ఎస్ఎంబీ 29 గురించి బాబు మాట్లాడిన సందర్భాలు లేవు.

## నటి విద్యాబాలన్ ఆరోగ్య సీక్రెట్



డైట్ ప్లాన్ అనుసరించి బరువు తగ్గా

ప్రతి ఒక్క హీరోయిన్ శరీర ఆకృతి విషయంలో చాలా అంటే చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అందంగా కనిపించడం కోసం జిమ్‌లో గంటల తరబడి వర్కౌంట్‌లు చేస్తారు. అయితే బరువు తగ్గాలంటే జిమ్, వ్యాయామం, కఠినమైన డైట్‌లు తప్పనిసరి అన్న భావనకు బాలీవుడ్ నటి విద్యా బాలన్ ఓ కొత్త కోణాన్ని చూపించారు. 46 ఏళ్ల విద్యా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశ మవుతున్నాయి. కెరీర్ ఆరంభం నుంచి తన శరీర తీరుపై విమర్శలు ఎదుర్కొన్న విద్యా, ఎన్నో డైట్‌లు, జిమ్ సెషన్లు -ట్రై చేసినా అవి తాత్కాలిక ఫలితాలే ఇచ్చాయని గుర్తుచేశారు. కానీ ఆమె అసలు మార్పు మాత్రం జిమ్ మానేశాకే వచ్చిందని వెల్లడించారు. 'నాకు బరువు పెరగడానికి అసలు కారణం కొవ్వు కాదు. అది ఇన్‌ఫ్లమేషన్ (శరీరంలోని వాపు) అని చెన్నైకి చెందిన 'అముర' అనే న్యూట్రిషన్ గ్రూప్ చెప్పారు. ఆ సంస్థ సూచించిన విశిష్టమైన డైట్ ప్లాన్ అనుసరించడంతో, బరువు క్రమంగా తగ్గిపోయింది. అంతేకాదు, ఈ డైట్‌తోపాటు- నన్ను ఏడాది పాటు వ్యాయామం చేయొద్దని సూచించారు. నేను వర్కౌట్ చేయకుండా, జిమ్‌కి కూడా వెళ్లకుండా బరువు తగ్గాను. ఇప్పుడు ఎవరైనా నన్ను చూస్తే.. ఎంత స్లిమ్ అయిపోయావ్ అంటు-న్నారు.

Printed ,Published and Owned by CHENGAPONGU SAIDULU,and printed at KAKATI BABU PRINTERS H No.4-10. Telagarama varam ,Laximidevipally , Kothagudem -507101, Dist .Bhadradri kothagudem, Telangana. And Published At H No. DA-416 ,Babu camp ,chunchupalli (M) , Kothagudem -507101 ,Dist Bhadradri kothagudem, Telangana.Editor: CHENGAPONGU SAIDULU. RNI TELTEL 2023/90682 Call No.6302329046